01ATP12_01ATP12.qxd 12-09-2023 PM 10:39 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 13 సెప్టెంబర్ 2023 పేజీలు : 04

చంద్రబాబును విడుదల చేసేంత వరకు
పోరాటం ఆగదు

- టిడిపి పైన ప్రజాభిమానం ఉంది
- నేటి నుంచి రిలే నిరాహార దీక్షలకు సిద్ధం కావాలని పిలుపు
- విస్తృతస్థాయి సమావేశంలో టీడీపీ నేతలు

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడును విడుదల చేసేంత వరకు తమ పోరాటం ఆగదని టిడిపి నేతలు పరిటాల సునీత, బికె.పార్థసారథి, పల్లె రఘునాథరెడ్డి, వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, నిమ్మల కిష్టప్ప, పరిటాల శ్రీరామ్, గుండుమల తిప్పేస్వామి, కందికుంట వెంకటప్రసాద్‌లు పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం నగర సమీపంలోని ఎంవైఆర్ ఫంక్షన్ హాల్‌లో టిడిపి జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన టిడిపి నేతలు మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఎటువంటి ఆధారాలు లేకుండా అక్రమంగా అరెస్టు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని మండి పడ్డారు. 40 సంవత్సరాలు రాజకీయ చరిత్ర ఉన్న చంద్రబాబునాయుడును ఉద్దేశ పూర్వకంగా అరెస్టు చేయడం జరిగిందన్నారు. అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి తప్పు చేయని చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన అరెస్టు తరువాత టిడిపి నేతలంతా తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారన్నారు. లక్షలాది మంది రోడ్ల మీదకొచ్చారన్నారు. అయితే పోలీసులు వారిని అక్రమంగా అరెస్టు చేసి స్టేషన్లకు తరలించారన్నారు. అంటే ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసనలు తెలిపే హక్కు కూడా లేదా అని ప్రశ్నించారు. టిడిపి కార్యకర్తలు ఎవరూ భయపడవద్దని, చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటికి వస్తారన్నారు. ఆయన మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని, అక్రమ కేసులు పెట్టించిన వారి కథ చూస్తారన్నారు. అప్పటి వరకు మనమంతా లోకేష్‌కు అండగా నిలుద్దామన్నారు. బుధవారం నుంచి అంతా ఐక్యంగా నిరసనలు, దీక్షలు చేద్దామని, ప్రతి ఒక్క కార్యకర్త ఇందులో పాల్గొనాలన్నారు. ప్రజలు కూడా సంఘీభావం తెలపాలని విజ్ఞప్తి చేశారు. జగన్‌మోహన్‌రెడ్డిపై 11 కేసులు 33 చార్జ్‌షీట్లు ఉన్న అతన్ని అరెస్టు చేయలేదన్నారు. 16 నెలలు జైల్లో ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం మన దురదృష్టకరమన్నారు. చంద్రబాబునాయుడు అవినీతి రహిత సమాజాన్ని సృష్టించడమే ఆయన ఆశయం అన్నారు. గత నాలుగున్నర సంవతసర్రాల నుంచి తెలుగుదేశం నేతలను అరెస్టు చేయడం వారిని వేధజంచడం వైసిపి ప్రభుత్వానికి అలవాటు అయిపోయింది అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వానికి ఇలాంటి ఒడిదుడుకులు కొత్త కాదని అందరూ కలిసి ఐక్యమత్యంతో పోరాడుతామన్నారు. ప్రజల ఆశీస్సులతో చంద్రబాబునాయుడు బెయిల్ మీద రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీధర్‌చకౌదరి, జితేంద్రగౌడ్, ఉమా మహేశ్వర్‌నాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య, కురువ సంఘం నాయకులు గంగుల కుంట రమణ, నీల పాళ్ల రాజగోపాల్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ, మాజీ మేయర్ మదమంచి స్వరూప, తెలుగు మహిళలు టి.స్వప్న, విజయశ్రీ, సంఘ తేజశ్విని, సరల, వసుంధర, కంఠాదేవి, సుబ్బరత్నమ్మ, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయదుర్గంలో ఇక బస్తీమే సవాల్..

కాలవ శ్రీనివాసులు

తలారి రంగయ్య

- కాలవపై పోటీకి వైసీపీ అభ్యర్థిగా తలారి రంగయ్య..?
- వైసీపీ తాజా వ్యూహం ఇదేనా..
- వైసీపీ టికెట్టు ఆశిస్తున్న కాపు రామచంద్రారెడ్డి, మెట్టు గోవిందరెడ్డి

కాపు రామచంద్రారెడ్డి

మెట్టు గోవిందరెడ్డి

అనంతపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త బ్యూరో

ఎన్నికలు దగ్గర పడే కొద్ది రాజకీయ వ్యూహాలు మారిపోతున్నాయి. ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్నారు. టిడిపి, వైసీపీ నువ్వా నేనా అన్న రీతిలో అభ్యర్థులను బరిలో దించేందుకు సన్నాహాలు చేస్తున్నాయి.

రాయదుర్గం నియోజకవర్గం టీడీపీ అభ్యర్థిగా మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు బరిలో దిగుతున్నారు. టీడీపీ అభ్యర్థిగా కాలవ శ్రీనివాసులు బరిలో ఉంటారని సాక్షాత్తు టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఇటీవల జిల్లా పర్యటనలో పరోక్షంగా పేరు ప్రకటించారు. కాలవ టీడీపీ తరపున బరిలో ఉంటారన్నది దాదాపు ఖరారైనట్లు చెప్పవచ్చు. ఈ పరిస్థితుల్లో బోయ సామాజిక వర్గానికి చెందిన కాలవ శ్రీనివాసులును వచ్చే ఎన్నికల్లో రాయదుర్గం స్థానం నుంచి అదే బోయ సామాజిక వర్గానికి చెందిన అనంతపురం సిట్టింగ్ ఎంపి తలారి రంగయ్య బరిలో దింపితే ఎలా ఉంటుందన్న ఆలోచనలో వైసీపీ ముఖ్య నేతలు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. తలారి రంగయ్యను బరిలో దింపాలనే ఆలోచనలో ఆ పార్టీ ముఖ్య నాయకులు తీవ్రస్థాయిలో సమాలోచనలు చేసి ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. రాయదుర్గం శాసనసభ నియోజకవర్గంలో బొమ్మనహాల్, కణేకల్, డి.హీరేహాల్, గుమ్మఘట్ట, రాయదుర్గం రూరల్, రాయదుర్గం మున్సిపాలిటీ ఉంది. నియోజకవర్గంలో బిసి ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. అందులో బోయ, కురుబ సామాజిక వర్గ ఓట్లు మెండుగా ఉన్నాయి. ఆ తర్వాత రెడ్డి సామాజిక వర్గం ఓట్లు ఉన్నాయి. బిసి ఓట్లు అందులో బోయ సామాజిక వర్గం ఓట్లు ఎక్కువగా ఉన్న రాయదుర్గం నియోజకవర్గంలో బిసిలనే బరిలో దింపాలన్న ఆలోచన వైసీపీలో కూడా వచ్చింది. ప్రస్తుత వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి బిసి సామాజిక వర్గానికి చెందినవారే. ఇప్పటి వరకు రాయదుర్గం స్థానంలో టీడీపీ అభ్యర్థిగాకాలవ శ్రీనివాసులు బరిలో దిగితే వైసీపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యేకాపు రామచంద్రారెడ్డి అయితేనే గట్టిగా ఎదుర్కోగలడని వైసీపీ నేతలు బావిస్తు వచ్చారు. రాయదుర్గం స్థానంలో వైసీపీ టికెట్టు కోసం కాపు రామచంద్రారెడ్డితోపాటు ఏపి ఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి కూడా టికెట్టు ఆశిస్తున్నారు. మళ్లీ ఎన్నికల్లో తలపడేందుకు కాపు, మెట్టు కూడా సై అంటున్నారు. అయితే రాయదుర్గం నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్న అభిప్రాయం కూడా పార్టీ ముఖ్య నేతల్లో ఉన్నట్లు సమాచాం. వ్యూహాలు ఎత్తుగడలు రచించడంలో కాపు రామచంద్రారెడ్డి దిట్ట అయినప్పటికీ వివిధ కారణాల వల్ల నియోజకవర్గంలో క్యాడర్‌లోనూ ప్రజల్లోనూ కాపు పట్ల వ్యతిరేకత వచ్చిందన్న అభిప్రాయం కూడా వైసీపీ ముఖ్య నేతల్లో ఉన్నట్లు సమాచారం. ఈ పరిస్థితుల్లో అనంతపురం సిట్టింగ్ ఎంపి తలారి రంగయ్య వచ్చే ఎన్నికల్లో కళ్యాణదుర్గం లేదా, రాయదుర్గం శాసనసభ స్థానం నుంచి పోటీ చేయాలని ఆసక్తి చూపుతూ వచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కళ్యాణదుర్గం సీటుపైనే కన్నేస్తూ వచ్చారు. అయితే వైసీపీ ముఖ్య నేతలు ఎంపి తలారి రంగయ్యను రాయదుర్గం శాసనసభ స్థానం నుంచి వైసీపీ తరపున వచ్చే ఎన్నికల్లో బరిలో దింపాలన్న ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటు కాలవ.. అటు తలారి రంగయ్య బరిలో దిగితే రాయదుర్గం శాసనసభ ఎన్నికలు రసవత్తరంగా మారే అవకాశం కనిపిస్తోంది. అయితే వైసీపీ తరపున టికెట్టు తమకే వస్తుందని సిట్టింగ్ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, ఏపిఐఐసిచైర్మన్ మెట్టు గోవిందరెడ్డి ధీమాతో ఉన్నారు.

మారెమ్మ జాతరలో పాల్గొన్న మంత్రి

మారెమ్మదేవిని దర్శించుకొన్న మంత్రి

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 12 ప్రభాతవార్త,

మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో శ్రావణమాసం 4వ మంగళవారం ప్రతి సంవత్సరం జరుపుకోనే మారెమ్మజాతరలో స్త్రీశిశు సంక్షేమశాక మంత్రి ఉషాశ్రీచరణ్ పాల్గొని మారెమ్మదేవి అశిస్సులు తీసుకొన్నారు.కొరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా నాగిరెడ్డిపల్లి ప్రజలు కొలిచే గ్రామదేవత మారెమ్మ దేవి దర్శించుకొవడం నాఅదృష్టం అనిమంత్రి అన్నారు.మంత్రివెంట వైసీపి నాయకులు జడ్‌పిటిసి ప్రభావతి,ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి,కన్వీనర్ బసవరాజు,జిల్లా ఏడిసీసి బ్యాంక్ డైరెక్టర్ రామాంజినేయులు, పాలబండ్ల చంద్రశేఖర్,తదితరులు కార్యకర్తలు మారెమ్మదేవిని దర్శించుకొన్నారు.

కన్న తండ్రిపైనే చెప్పులు వేసిన చరిత్ర మీది
- బాలయ్యకు వైసిపి ఇన్‌చార్జ్ దీపిక కౌంటర్

ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతున్న పార్టీ ఇన్‌చార్జ్ దీపిక

హిందూపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ విజయవాడలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై చేసిన విమర్శలకు హిందూపురంలోని వైసిపి కార్యాలయంలో మంగళవారం సాయంత్రం కౌంటర్ ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు. ఆ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ టిఎన్ దీపిక మాట్లాడుతూ చరిత్ర అంటే మాది అని సినిమా డైలాగులతో గొప్పలు చెప్పుకునే ఎమ్మెల్యే బాలకృష్ణ తన కన్న తండ్రి ఎన్‌టిఆర్‌పైనే చెప్పులు వేయించిన నిజ చరిత్ర తెలుగు ప్రజలు మర్చిపోలేదని ఘాటుగా విమర్శించారు. ఓట్లేసి గెలిపించిన హిందూపురం ప్రజలను పట్టించుకోని నీవు మీ బావ జైలుకెళ్లాడని ప్రెస్‌మీట్‌లు పెట్టి మాట్లాడుతున్నావు..సిఎం జగన్‌పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ మాట్లాడుతూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో వందల కోట్లు మింగేసిన ఘనత చంద్రబాబుది అని విమర్శించారు. హిందూపురం ప్రజలకు ముఖ్యంగా మున్సిపాలిటీని ఏమి అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. సిఎం జగన్‌ను మరోసారి విమర్శిస్తే హిందూపురంలో అడుగు పెట్టనివ్వబోమని హెచ్చరించారు. వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి మాట్లాడుతూ గతంలో మర్చిపోయావా బాలయ్య నీ బతుకే మా పెద్దాయన సిఎం వైఎస్‌ఆర్ పెట్టిన భిక్ష లేకపోతే 14 ఏళ్లు జైలులో చిప్పకూడు తినేవాడివి అని తీవ్రంగా విమర్శించారు. మీ బావ 420 పనులు చేసి జైలుకెళితే నీవు ప్రెస్‌మీట్ పెట్టి సిఎం జగన్‌ను విమర్శిస్తావా అని ప్రశ్నించారు. మాకు ఓ చరిత్ర వుందని చెబుతుంటావు నిజమే నీకు మెంటల్ సర్టిఫికెట్ చరిత్ర వుంది..బహుశా అది ఇప్పుడు రెన్యువల్‌కు వచ్చినట్లుంది..అందుకే పిచ్చిగా మాట్లాడుతున్నావని విమర్శించారు. 40 ఏళ్లు హిందూపురంలో ప్రజలు మీ పార్టీకి పట్టం కడితే ఈ ప్రాంతానికి ఏమి ఒరగపెట్టారని సూటిగా ప్రశ్నించారు. సమావేశంలో వైస్‌చైర్మన్ జబీవుల్లా, కౌన్సిలర్లు శివకుమార్, షాజియా, రోషన్ అలీ, రామచంద్ర, ముస్లిం మతపెద్దలు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటరు జాబితా సంక్షిప్త సవరణకు పటిష్ట చర్యలు

శ్రీసత్యసాయి జిల్లా, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:

శ్రీసత్యసాయి జిల్లా నందు ప్రత్యేక ఓటరుజాబితా సంక్షిప్త సవరణకు సంబంధించి ఇప్పటి వరకు అందించిన క్లెమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పరిశీలనను పకడ్బందీగా చేపట్టినట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు వివరించారు. విజయవాడ ఎన్నికల అధికారి ప్రధాన కార్యాలయం నుండి స్పెషల్ సమ్మర్ రివిజన్-2024, హౌస్‌టు హౌస్ వెరిఫికేషన్, నకిలీఓటర్ల నమోదు, మరణాలు, ఎపిక్ కార్డుల జారీ తదితర అంశాలపై రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రాల్ ఆఫీసర్, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్‌మీనా అన్నిజిల్లాల కలెక్టర్లతో నిర్వహించి వీడియో కాన్ఫరెన్స్ నందు పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు మాట్లాడుతూ, జిల్లాలోఇంటింటి పరిశీలన దాదాపుగా పూర్తి చేస్తున్నట్లు తెలియజేశారు. క్లెములు, అభ్యంతరాలను పక్కాగా పరిశీలిస్తూ తప్పులు లేని ఓటరు జాబితా రూపకల్పనకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం రెవెన్యూ డివిజన్ స్థాయి అధికారులతో సమావేశమై మాట్లాడుతూ, ఇంటింటి ఓటరు వివరాలను ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకొని వస్తే పారదర్శకంగా పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. ఈ నెల 15లోగా ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా ఆర్‌డిఓలు క్షేత్రస్థాయి పర్యటించి ఆయా నియోజకవర్గాలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలను ఖచ్చితంగా తనిఖీ చేసిన అవసరమైన మేరకు ఆ కేంద్రాలలో ఉన్న భవన స్థితిగతులు, విద్యుత్ సరఫరా, నీటి సౌకర్యాలు,ర్యాంపుల ఏర్పాటు తదితర అంశాలపై దృష్టి సారించాలన్నారు. అక్కడే ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తిక్, డిఆర్‌ఓ రాఘవేంద్ర, ధర్మవరం ఆర్డిఓ తిప్పేనాయక్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ భాస్కర్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

పాఠశాలల రూపురేఖలు మార్చిన ఘనత సీఎం జగన్‌దే
- జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ
- తపోవనం పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన జెడ్పి చైర్మన్

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి, పాఠశాలల రూపురేఖలు మార్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. నగర పరిధిలోని తపోవనం, జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నాడునేడు కార్యక్రమం ద్వారా చేపట్టిన పనులను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముచ్చటించి, గతంలో కంటే పాఠశాలలో పెరిగిన మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనంను పరిశీలించి ఆహారం భాగుందా, పాఠశాలలో సౌకర్యాలు భాగున్నాయా, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకొచ్చి దేశానికి ఆదర్శంగా రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేశారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించిన విద్యార్థులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందుతున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతోపాటు విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే

తనకల్లు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు మంగళవారం ఎంపిపి ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెలే య మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో మండలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా చేపట్టిన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయానికి సంబంధించిన క్రాప్ బుకింగ్ జరుగుతున్నదని, ప్రతి ఒక్క రైతు నష్టపోకుండా తప్పనిసరిగా క్రాప్ బుకింగ్ 100 శాతం పూర్తి చేయాలన్నారు. శానిటేషన్ సంబంధించి ముఖ్యమంత్రి తనకల్లు మండల ప్రాంతంలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా చూడాలన్నారు. రాబోవు సర్వ సభ్య సమావేశంలో గడగప గడపకు మంజూరైన ప్రతి రూపాయి కూడా ఖర్చు అయ్యే విధంగా చూడాలన్నారు. పెన్షన్‌లో మండలానికి మంజూరైన 201 నూతన పెన్షన్‌ను ఎమ్మెల్యే పెన్షన్‌దారులకు అందజేశారు. జగన్‌మోహన్‌రెడ్డి వికలాంగులకు, వితంతువులకు, వృద్ధులకు అందజేస్తున్న పెన్షన్‌తో వారి జీవితాలలో వెలుగులు నింపారన్నారు. జగనన్న ఇచ్చినమాట ప్రకారం సంవత్సరానికి రూ. 250 రూపాయల ప్రకారం పెంచుతూ నేడు రూ. 2750 రూపాయల పెన్షన్ అందజేస్తున్నామన్నారు. నిరంతరం ప్రజల క్షేమం కోరే జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలందరి తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు, జెడ్పిటిసిలు, ఎంపిడిఓలు, తహసిల్దార్, వివిధమండల స్థాయి అధికారులు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, జేసిఎస్ ఇన్‌చార్జ్‌లు, వివిధ శాఖల చైర్మెన్‌లు, డైరెక్టర్‌లు, మాజీ ప్రజా ప్రతినిధులు, పోలింగ్ బూత్ మేనేజర్‌లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కన్వీనర్‌లు, సంబంధిత అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

02ATP27_02ATP27.qxd 12-09-2023 PM 10:40 Page 1

టిడిపి నాయకుల పూజలు

పూజలు నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును సిఐడి అధికారులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడంతో ఆ పార్టీ నాయకులు మంగళవారం స్థానిక సూగూరు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తేదేపా అధినేత చంద్రబాబునాయుడుకు భగవంతుడు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఆత్మస్థైర్యాన్ని ప్రసాదించాలని ఆయనకు భగవంతుని కృప కలగాలని కోరుకుంటూ పూజలు నిర్వహించారు. వైకాపా ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలు మానుకుని రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అంబికా లక్ష్మినారాయణ, కొల్లకుంట అంజనప్ప, నాగరాజు, డిఇ రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గడపగడపకు సంక్షేమం

సంక్షేమ ప్రతులను అందచేస్తున్న దీపికా

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో గడపగడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైకాపా నియోజకవర్గం సమన్వయకర్త దీపికావేణు అన్నారు. మంగళవారం హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 10వవార్డు లక్ష్మీపురంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతున్నాయా అంటూ ఆరా తీస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. సంక్షేమం అమలులో దేశంలోనే ఏపి నెంబర్-1గా నిలిచిందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, మున్సిపల్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ వెంకటరమణ, మున్సిపల్‌వైస్‌చైర్మన్ జబీవుల్లా, కౌన్సిలర్లు పార్వతినాగరాజు, శివ, ఆసిఫ్, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ శాసనమండలి సభ్యులు డా.గేయానంద్‌కు అభినందనలు

మాజీ శాసనమండలి సభ్యులు డా.గేయానంద్‌కు అభినందనలు తెలియజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

ఇటీవల చీరాలలో జరిగిన రాష్ట్ర మహా సభలలో జనవిజ్ఞాన వేదిక నూతన రాష్ట్ర అధ్యక్షులుగా మాజీ ఎమ్మెల్సీ, ప్రముఖ వైద్యులు గేయానంద్ ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. స్థానిక చల్లా కంప్లెక్స్‌లో జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య గౌరవాధ్యక్షులుచల్లా రాజశేఖర్‌చౌదరి, జర్నలిస్టు లింగప్రసాద్, రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్‌చౌదరి, గురజాడ అధ్యాయన కేంద్రం మల్లికార్జున, శివశంకర్, డాక్టర్ లక్ష్మి నారాయణ, ఓబుళరాజు, ఫిజికల్ డైరెక్టర్ కిరణ్‌చౌదరి, రోజ్లీ రాజేష్, కంబాల తిమ్మారెడ్డి, స్ఫూర్తి నరసింహులు, విజయ్ కృష్ణ, ఎల్ఐసి మ ఉరళీ, దిశ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా కార్యదర్శి సెలిన చౌదరి, తప్పల్ బాబా, దొనతిమ్మప్ప తదితరులు డాక్టర్ గేయానంద్ మూఢ నమ్మకాలపై రాయలసీమ అంత విస్తృతంగా పర్యటించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. ఎమ్మెల్సీగా సేవలు అందించార. ఆయన రాష్ట్ర అధ్యక్షులు కావడం సంతోషం అని అన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవయవదానం శరీర దానంపై అవగాహన

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

అవగాహన కల్పిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.విజయరామిరెడ్డి

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం, జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యా ర్థులకు

కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు తదితరులు

రక్తదానం, నేత్రదానం, అవయ వధానం, శరీరదానం యొక్క ఆవస్యకత, అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.విజయరామిరెడ్డి మాట్లాడుతూ.. నేటి సమాజంలో యువత ఈ అవయవదానం గురించి ప్రజలను చైతన్య పరిశీలించాలని, వారిలో ఉండే అపోహలను తొలగించి, వారిని ప్రోత్సహించాలని ఈ సందర్భంగా తెలిపారు. జనవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు మల్లికార్జున నేడు అనేక మంది కంటిచూపు కోల్పోయి అభాగ్యులుగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి డా.శ్రీధర్ కోనంకి, ఈశ్వర్ లింగరాజు, జెవివి మాజీ వైస్ ప్రెసిడెంట్, టి.లక్ష్మినారాయణ, అధ్యక్షులు ఎంటి.జోస్న, పరమేశ్వర్, సుధాకర్, గురుమోహన్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

వడ్డే హనుమన్న మృతికి సంతాపం తెలిపిన ఉమా మహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

నివాళులు అర్పిస్తున్న ఉమా మహేశ్వరనాయుడు

మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డుకు చెందిన వడ్డే హనుమన్న మృతి చెందడంతో ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉమా మహేశ్వరనాయుడు వారి కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థిక సాయం అందించి, ధైర్యం చెప్పారు. ఆయనతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు కార్యాచరణ

- ముస్లింలతో ఆత్మీయ సమ్మేళనం

ముస్లింలతో సమావేశం దృశ్యం

హిందూపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

వైసిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కార్యాలయంలో పార్టీ ముఖ్యనేత గుడ్డంపల్లి వేణురెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం పట్టణంలోని ముస్లిం మైనార్టీ మతపెద్దలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణంలోని మైనార్టీ పెద్దలతో పట్టణ ముస్లిం మైనార్టీ కమిటీ, ముస్లిం యువజన కమిటీ ఏర్పాటు గురించి చర్చించారు. ముస్లిం మైనార్టీలను రాజకీయంగా, వైసిపిని బలోపేతం చేసేందుకు పట్టణంలో రోజుకు ఒక వార్డును ఎంచుకుని ఆ వార్డు కౌన్సిలర్‌తో పాటు ముస్లిం మైనార్టీ పెద్దలను కలుపుకుని వైసిపి బలోపేతానికి మీ సహాయ సహకారాలు కావాలని కోరారు. అదేవిధంగా గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముస్లిం మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించినం దువల్ల రాజకీయంగా, ఉద్యోగ పరంగా అవకాశాలు కల్పించినటువంటి విషయాలను ఏ విధంగా ముస్లిం మైనార్టీల ముందుకు తీసుకెళ్లాలి తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ గని, జామియా మసీదు మాజీ ముతవల్లి ఖలీముల్లా, అజిజ్‌సాబ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ జబీవుల్లా, కౌన్సిలర్లు రోషనాలి, ఆసిఫ్, సాని ముతవల్లి హుమయూన్, సిపిసి సాదిక్, మన్సూర్, ఆర్‌కె ఖలీల్, రహత్పూర్ ఫరూక్, కొటిపి చాంద్‌బాష, హిందూపురం పట్టణ టైలర్ అసోసియేషన్ అధ్యక్షులు జబీవుల్లా, కార్పెంటర్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

వైయస్ఆర్ భీమా తక్షణసాయం అందజేసిన వైసీపి నాయకులు

వైయస్ఆర్ తక్షణసాయం అందిస్తున్న దృశ్యం

బ్రహ్మన ముద్రం సెప్టెంబర్ 12 ప్రభాతవార్త, : మండలంలోని నంజాపురం గ్రామానికి చెందిన చాకలి లలితమ్మ సోమవారం అనారోగ్యంలో మృతి చెందారు.ప్రభుత్వం అందించే వైయస్ఆర్ భీమా తక్షణసాయంకింద 10వేలు కుటుంభ సభ్యులకు వైసీపి కార్యకర్తలు రైతుసంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి,డీలర్ తిమ్మారెడ్డి, ఈరన్న, వీరాదాస్,వెల్ఫర్‌అసిస్టెంట్ మోహన్ వాలెంటీర్లు, మృతురాలి భర్తలు తక్షణసాయం అందించారు. మండలంలోని పడమటి కోడిపల్లి గ్రామానికి చెందిన చాకలి శంకర్ సోమవారం అనారోగ్యంలో మృతి చెందారు.ప్రభుత్వం అందించే వైయస్ఆర్ భీమా తక్షణసాయంకింద 10వేలు కుటుంభ సభ్యులకు వైసీపి కార్యకర్తలు మోహన్,మహేష్,గంగాధర,వెల్ఫర్ అసిస్టెంట్ విజయ్‌బాస్కర్ మృతుని భార్యకు అందించారు.

పడమటి కోడిపల్లిలో వైయస్ఆర్ తక్షణసాయం అందిస్తున్న దృశ్యం

గిడ్డి సెక్రెనాయక్ మృతదేహానికి నివాళులు అర్పించిన ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి

మృతుని కుటుంభంను పరామర్శిస్తున్న ఎంపిపి

బ్రహ్మన ముద్రం సెప్టెంబర్ 12 ప్రభాత వార్త, : మండలంలోని బొమ్మగానిపల్లి వంకతాండాకు చెందిన డీలర్ తిరుపాల్ నాయక్ తండ్రి గిడ్డి సెక్రానాయక్ సోమవారం అనారోగ్యంతో మృతిచెందాడన్న విషయం తెలుసుకొన్న ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి మృతుడికి పూలమాలవేసి నివాళులు అర్పించి మృతిచెందిన కుటుంభంకు అన్నివేళలా అండగావుంటామని అన్నారు.ఎంపిపి వెంట సర్పంచ్ అదినారాయణరెడ్డి, వైస్ఎంపిపి వెంకటేష్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు క్షేమంగా ఉండాలని లేపాక్షి ఆలయంలో పూజలు

- 101 టెంకాయలు కొట్టి అమ్మవారికి విశేషపూజలు

టెంకాయలు కొడుతున్న తేదేపా నాయకులు

లేపాక్షి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు క్షేమంగా వుండాలని మండల కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో దుర్గా, వీరభద్రస్వామి దేవాలయంలో మంగళవారం విశేషపూజలు నిర్వహించారు. ఇటీవలే చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపిన నేపథ్యంలో లేపాక్షి దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబునాయుడు ఆయురారోగ్యాలతో వుండాలని రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టి అనంతరం మూడవ రోజు ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపి ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని 101 టెంకాయలు కొట్టి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆనంద్, సీనియర్ నాయకులు మారుతిప్రసాద్, ప్రభాకర్‌రెడ్డి, ఈడిగ రమేష్, డైలీ శ్రీరామప్ప, రవి, ఈడిగ చంద్ర, చిన్న ఓబన్న, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలకు నిప్పు

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని ఆబాద్‌పేటలో సోమవారం అర్ధరాత్రి ఇంటి ముందర నిలిపిన నాలుగు ద్విచక్రవాహనాలకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించారు. దీంతో ద్విచ క్రవాహనాల యజమానులు గమనించి మంటలు ఆర్పినప్పటికి అప్పటికే ద్విచక్రవాహనాలు దగ్ధమయ్యాయి. దీంతో మంగళవారం సంబంధిత ద్విచక్రవాహనాల యజమానులు ఒకటవ పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అదే ప్రాంతానికి చెందిన అల్లరి మూఖలు ద్విచక్రవాహనాలకు నిప్పుపెట్టినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

దగ్ధమైన ద్విచక్రవాహనాలు

వ్యాధుల నియంత్రణకు జగనన్న ఆరోగ్య సురక్ష...వైద్యాధికారిణి

అగాహన సదస్సులో మాట్లాడుతున్న వైద్యాధికారిణి నాజనీన్ ,మాట్లాడుతున్న మార్కెట్‌యార్డ్ చైర్మెన్ బోజరాజునాయక్ ,సమావేశంకు హాజరైన ఆయా శాఖల సిబ్బంది

డి.హిరేహాళ్ సెప్టెంబరు 12 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష ద్వార గ్రామీణ ప్రాంతాల్లో వ్యాధుల నియంత్రణకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ప్రోత్సాహం అందించాల్సి ఉంటుదని వైద్యాధికారిణి నాజనీన్ పేర్కొన్నారు. మంగళవారం డి.హిరేహాళ్ మండల ప్రజాపరిషత్ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్‌బాబు అధ్యక్షతన జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంపై సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, వలంటీర్లకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముందుగా ఆరోగ్య కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, వలంటీర్లు ఇంటింటి సర్వే నిర్వహించి జ్వరం, క్యాన్సర్, వినికిడి, కంటి జబ్బులు, పౌష్టికాహార లోపం లాంటి పలురకాల వ్యాధులతో బాధపడుతున్న బాధితులను గుర్తించాలన్నారు. ఈ నెల 30న ప్రారంభం కానున్న జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యే వైద్య శిభిరాలకు వ్యాధి గ్రస్తులను తరలించాలని ఆమె సూచించారు. ఆ శిబిరాల్లో స్పెషలిస్ట్ వైద్యులు పాల్గొంటారని వారు రోగులను పరీక్షించి అసరమైన చికిత్సలు అందిస్తారని ఆమె తెలిపారు. ఈ అగాహన సదస్సులో ముఖ్య అథితిగా పాల్గొన్న రాయదుర్గం మార్కెట్‌యార్డ్ చైర్మెన్ బోజరాజునాయక్ మాట్లాడుతూ మన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కోసం కొత్త పథకాలు ప్రవేశపెట్టి ప్రజల వద్దకే అన్ని సౌకర్యాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రభివృద్ధి, ప్రజల ఆరోగ్యం, సంక్షేమం అన్నింటిని ఏకకాలంలో చేపడుతున్నారని మన సిఎం ప్రజా నాయకుడని జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం నిరుపేదలందరికి దరిచేరాలన్న సిఎం ఆఖాంక్షను మనమందరం నేరువేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. జెడ్పీటీసి హసీనాబాను మాట్లాడుతూ పౌష్టికాహారం, పరిశుభ్రతతోనే ఆరోగ్యం లభిస్తుందని ఈ విషయంపై ప్రజలను చైతన్య పరిచి ఆరోగ్యవంతమైన మండలంగా మార్చాలని తెలిపారు. మండల వైకాపా కన్వీనర్, ఎంపీపీ సలహాదారులు వన్నూరుస్వామి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, ఆరోగ్యం ధ్యేంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి పాలన అందిస్తున్నారి తెలిపారు. ఈ కార్యక్రమంను అదంరం కలసి కట్టుగా పనిచేసి వ్యాధి గ్రస్థులకు ఉచిత వైద్యం అందించి ఆరోగ్య వంతులుగా మార్చి మన ముఖ్యమంత్రి ఆశయాన్ని నెరవేర్చి కార్యక్రమం విజయవంతం చేస్తామని చెప్పారు. చివరిగా ఎంపీడీఓ, డీటీ బసవకుమార్‌లు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ముందుగా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రతి వైద్యశిబిరంకు 500 మంది వరకు ప్రజలు పాల్గొని చికిత్సలు చేయించుకుననేలా ఆయా శాఖల సిబ్బంది, వలంటీర్లు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగలాపురం వైద్యాధికారిణి లావాణ్య, ఎంపీహెచ్‌ఈఓ ఖాదీర్, సూపర్‌వైజర్ శాంతకుమారి, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, వలంటీర్లు, వైకాపా నాయకులు హనుమంతరెడ్డి, తొండ వెంకటేశులు, ఖాశీంపీరా పాల్గొన్నారు.

సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంచండి

-సెబ్ డిప్యూటి కమిషనర్

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న సెబ్ డిప్యూటి కమీషనర్

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

కర్ణాటక సరిహద్దు ప్రాంతాలైన హిందూపురం, తదితర ప్రాంతాల్లో అక్రమ మద్య ం, ఇసుక రవాణా, తదితర వాటిపై ప్రత్యేక నిఘా వుంచాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటి కమీషనర్ నాగమద్దయ్య సెబ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సెబ్ డిప్యూటి కమీషనర్ హిందూపురం సెబ్ పోలీసుస్టేషన్‌లో అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక మద్యం మన రాష్ట్రానికి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు అదేవిధంగా అక్రమ ఇసుక రవాణా, గ్యాంబ్లింగ్, మట్కా, తదితర అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా వుంచి నేరాలను అరికట్టాలని ఆదేశించారు. అదేవిధంగా గత ఏడాది నమోదు చేసిన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో సెబ్‌సూపరింటెండెంట్ రవికుమార్, అధికారులు పాల్గొన్నారు.

తేదేపా కార్యకర్త గుండెపోటుతో మృతి

మృతి చెందిన వట్టిముత్తప్ప

గుడిబండ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టు వార్త విని తెలుగుదేశం పార్టీ కార్యకర్త గుండెపోటుతో మరణించాడు. గుడిబండ మండల పరిధిలోని మందలపల్లి గ్రామ పంచాయితీలోని దిన్నేహట్టి గ్రామంలోని లేట్ దొడ్డ చిత్తప్ప కుమారుడు వట్టిముత్తప్ప తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు రిమాండ్ విధించడంతో ఆదివారం రాత్రి టివిని వీక్షించి పడుకున్నాడు అదే ఆలోచనతో నిద్ర రాక గుండె ఆగి మరణించడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం గుడిబండ తేదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, సన్నర్ప తెలుగుదేశం పార్టీ నాయకులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఉమ్మడి జిల్లా టిడిపి సమావేశానికి తరలిన అమరాపురం మండల నాయకులు

మాట్లాడుతున్న టిడిపి ఇంచార్జ్ దృశ్యం

అమరాపురం,సెప్టెంబర్ 12,ప్రభాతవార్త: అనంతపురంలో ఎంవైఆర్ కళ్యాణ మండపం నందు జరిగిన అనంతపురం,సత్యసాయి జిల్లాల ఉమ్మడి తెలుగుదేశం పార్టీ నాయకుల సమావేశానికి మడకశిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి అధ్వర్యంలో అమరాపురం మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు తరలి వెళ్ళారు.ఈ సందర్భంగా సమావేశం నందు గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్ట్ చేయడంతో యావత్ భారతదేశం దిగ్భ్రాంతి వ్యక్తం చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఎలాంటి అవినీతి,ఆక్రమాలకు తావులేకుండా మచ్చలేని నాయకుడిగా ఎదుగుతున్న చంద్రబాబును వైకాపా ప్రభుత్వం అక్రమంగా కేసు నమోదు చేసి జైలు పాలు చేయడంతో చంద్రబాబు నాయుడును మరియు పార్టీని కాపాడుకోవడానికి రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.చిత్తసుద్ధితో అంకిత భావంతో దశల వారిగా ఉద్యమాలు చేస్తూ,అదే విధంగా పార్టీ అదేశాల మోరకు నేటి నుండి రిలె నిరాహా దీక్షలను చేపట్టడానికి ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు సమయత్తం కావాలని పిలుపునిచ్చారు.ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలు,రైతులు,యువకులు,నిరుద్యోగులు అన్ని వర్గాల వారితో ఈ ఉద్యమాలను చేపట్టడం ద్వారా మా నాయకుడిని త్వరగా బయటికి తీసుకోవడానికి ఆవకాశం ఉందన్నారు.నీతి నీజాయితికి మారు పేరుగా నిలిచిన చంద్రబాబు నాయుడును రక్షించుకోవడానికి ప్రాణత్యాగానికైనా ప్రతి నాయకులు సిద్ధంకావాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగుతున్నట్లు ప్రశ్నిస్తే ప్రతి పక్షాలపై కేసులు పేట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్న జగన్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధిచేప్పే రోజు అతి త్వరలో ఉందన్నారు.ధర్మోరక్షితి రక్షిత: ధర్మాన్ని పాలించే వ్యక్తికి ఎప్పటికి ధర్మమే రక్షిస్తుందని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అమరాపురం మండలానికి చెందిన నాయకులు నరసింహమూర్తి, గణేష్,కృష్ణామూర్తి, గౌడనకుంట జయరామప్ప,తిప్పేస్వామి,రామిరెడ్డి,చంద్రశేఖర్ గౌడ్,దాదా పీరా, హనుమంతరాయ, మనోహర్,భక్తర్,మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం మండల నాయకుల దృశ్యం

కొత్త పింఛన్లు పంపిణీ చేసిన సర్పంచు రామిరెడ్డి

పింఛన్లు పంపిణీ చేస్తున్న రామిరెడ్డి

బెలుగుప్ప, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

మండల పరిధిలో నక్కలపల్లి గ్రామంలో మంగళవారం రోజు నక్కలపల్లి సర్పంచు రామిరెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు అందరి సమక్షంలో 20 మందికి వైఎస్ఆర్ పింఛన్ పంపిణీ చేశామని, సర్పంచు తెలుపుతూ ప్రతి ఒక్కరికి అన్ని సంక్షేమ పథకాలు అందిస్తున్న జగన్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జై జగన్ అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు భాస్కర్‌రెడ్డి, వెంకటరెడ్డి, కేశవరెడ్డి శ్రీరాములు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయికి ఎంపికైన బాలబాలికలు

క్రీడలను ప్రారంభిస్తున్న మల్లారెడ్డి

బెలుగుప్ప, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలోని క్రీడలకు సంబంధించిన 200 మ ంది హాజరయ్యారు. కబడ్డీ, వాలీబాల్, షాట్‌పుట్, బాల్‌బ్యాడ్మింటన్, త్రోబాల్, యోగా లాంటి క్రీడలలో 200 మంది విద్యార్థుల్లో కొంత మంది మాత్రమే ఎంపిక చేసినట్లు మండల విద్యాధికారి మల్లారెడ్డి, డ్రిల్ టీచర్ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు నియోజకవర్గ స్థాయిలో క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్, ఉపాధ్యాయులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన డ్రిల్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

తాడిమర్రి ఎస్ఐగా నాగస్వామి

తాడిమర్రి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

తాడిమర్రి పోలీస్‌స్టేషన్‌కు నూతన ఎస్ఐగా నాగస్వామి నియమితులయ్యారు. రొద్దం పోలీస్‌స్టేషన్ నుంచి బదిలీపై తాడిమర్రి ఎస్ఐగా సోమవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ లక్ష్మినారాయణను విఆర్‌కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగస్వామి మాట్లాడుతూ.. శాంతి భద్రతల విషయంలో ప్రజలందరూ సహకరించాలని, ప్రభుత్వ నియమ నిబంధనలను ప్రజలందరూ పాటించాలని కోరారు. అసాంఘీక శక్తుల పట్ల ఏవైనా సమాచారం ఉంటే నేరుగా తమను సంప్రదించాలని తెలిపారు. పలువురు పోలీసు సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐకి శాలువా కప్పి పూలమాలలతో స్వాగతం పలికారు.

నూతన పింఛన్లు అందించిన వైకాపా నాయకులు

చిన్నప్పకు పింఛన్‌ను అందిస్తున్న వైకాపా నాయకులు

గుడిబండ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : ఇటీవల ప్రభుత్వం నూతనంగా అందించిన పింఛన్లను వైకాపా నాయకులు లబ్దిదారులకు అందించారు. ఈ నందర్భంగా కొండ్లగ్రామంలో ఇటీవల షుగర్ వ్యాధితో చిన్నప్ప అనే వ్యక్తి ఒక కాలును కోల్పోయాడు. ఈ క్రమంలో నూతనంగా మంజూరైన పింఛన్‌ను వైకాపా నాయకులు చిన్నప్పకు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచు సోమశేఖర్; మండల సచివాలయాల కన్వీనర్ శివకుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రమేష్, తదితర వాలెంటీర్లు పాల్గొన్నారు.

గద్దర్ సంస్మరణ సభ

మాట్లాడుతున్న బిసి సంక్షేమ సంఘం నేతలు

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

కవి సంధ్య స్మారక సంచిక ఆవిష్కరణ సందర్భంగా హైదరాబాద్ సోమాజీ గూడలోని ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరణ సభకు అనంతపురం నుంచి ఎర్రసితార, దాసరి ఆదినారాయణ, రాయలసీమ ప్రజా సమితి శంకర కుళ్లాయప , బీసీ సంక్షేమ సంఘం నేత, న్యాయవాది చంద్రాచర్ల హరి తదితరులు పాల్గొన్నారు. ఈ సభలో గద్దర్‌కు అనంతపురం జిల్లాతో ఉన్న అనుబంధం గురించి ఎర్రసితార, దాసరి ఆదినారాయణ, బీసి సంఘం నేత, న్యాయవాది చంద్రాచర్ల హరిక్లుప్తంగా సభలో మాట్లాడారు. ఈ సభకి ముఖ్య అతిథిగా గద్దర్ కుమార్తె వెన్నెలమ్మ హాజరయ్యారు. ఈ సభ నిర్వహణ డాక్టర్ కోటేశ్వరరావు అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ సభలో ప్రధాన వక్తగా ప్రకృతి ప్రేమికుడు గద్దర్‌తో పరిచయం, అనుబంధం సభలో వివరించారు. ఈ సభకు బిసి రాములు, మహిళా నాయకురాలు సజన తదితరులు పాల్గొని గద్దర్‌తో వారికున్న అనుబంధాలను క్లుప్తంగా వివరించారు. సభ అనంతరం వెన్నెలమ్మ, సజన, జయరాజ్, బిసి రాములును అనంతపురం రావాలని ఆహ్వానించారు.

నవ్యాంధ్ర జిల్లా సమీక్ష సమావేశాన్ని జయప్రదం చేయండి

సమావేశంలో పాల్గొన్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

యాడికి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పరిసపోగు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించనున్న నవ్యాంధ్ర ఎంఆర్‌పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో ఎంఆర్‌పిఎస్ నవ్యాంధ్ర ఎంఆర్‌పిఎస్ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ శివ, జిల్లా యువసేన అధ్యక్షులు శివరాముడు, యాడికి మండల కార్యదర్శి పెద్దిరాజు, రాముడు, సుంకన్న, నల్లప్ప, నాగార్జున, కుళ్లాయప్ప, రవీంద్ర, నడిపి కుళ్లాయప్ప, రామశేఖర్, సునీల్, సుంకన్న, తదతరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

అమడగూరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

మండలంలోని కొట్టువారిపల్లి గ్రామంలో వైసిపి సిఇసి సభ్యులు కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి 71వ పుట్టినరోజు సందర్భంగా ఆయన కుమారుడు కొత్తకోట చక్రధర్‌రెడ్డి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఇందులో భాగంగా 20 జట్లలోని క్రీడాకారులకు తన తండ్రి పేరు మీద ముద్రించిన టీషర్టులను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గం వ్యాప్తంగా ఆరు మండలాల్లో దాదాపు 200 జట్లకు క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించినట్లు తెలిపారు. ముఖ్యంగా క్రీడల వల్ల యువతకు మంచి ఆరోగ్యంతో పాటు ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. ఈ టోర్నమెంట్ 5 రోజుల పాటు జరుగుతుందన్నారు. ఇందులో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మామిడిమాకులపల్లి వైసిపి మాజీ కన్వీనర్ రాజారెడ్డి, యువకులు పాల్గొన్నారు.

వర్షం కోసం రజకుల ఉబ్బదేవర

తనకల్లు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:

ఉబ్బదేవర నిర్వహిస్తున్న రజకులు

మండల కేంద్రంలోని రజక కాలనీవాసులు వర్షం కోసం మంగళవారం గంగమ్మ తల్లికి జ్యోతులు, బాణాలతో మహిళలు ఘనంగా ఉబ్బదేవర కార్య క్రమాన్ని నిర్వహించారు. వర్షం ముఖం చాటేసినప్పుడు సాంప్ర దాయ పద్ధతిలో ఈ కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నదని , ఇటువంటి చర్యల వల్ల గ్రామంలో వర్షాలు పడి పాడిపంటలతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రజకులు అందరూ పాల్గొన్నారు.

జడియప్పకు పాత్రికేయులచే స్వాగతం

నూతన వార్తాధికారి జడియప్పకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

బళ్లారి, సెప్టెంబర్12, ప్రభాతవార్త

బళ్లారి జిల్లా వార్త, ప్రచారశాఖ సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా అధికార బాధ్యతలు స్వీకరించిన జడియప్ప గద్దలగట్టిని జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల సంఘం పదాధికారులు స్వాగతం పలికి అభినందించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు యాళ్ళి వలీబాషా నేతృత్వంలో సంఘం పదాధికారులు వార్త శాఖ కార్యాలయంలో వార్తాధికారి జడియప్పను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంలో సంఘం రాష్ట్ర కార్యవర్గసమితి అధ్యక్షుడు వీరభద్రగౌడ, జిల్లా ఉపాధ్యక్షుడు బజారప్ప, కార్యదర్శి రఘురామ్, కోశాధికారి వెంకోబా, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు వెంకటేష్‌దేశాయ్, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలియుగ దైవంను దర్శించుకున్న ఆలూరు

శింగనమల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామిని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి దర్శించుకున్నారు. ఆయనతోపాటు వైసీపీ నాయకులు భాస్కర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ముచ్చుకోట శ్రీకాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నగరాన్ని గ్రీన్ అనంతగా మారుద్దాం

- నగర మేయర్ మహ్మద్ వసీం

మొక్కలు నాటుతున్న మేయర్ వసీం

అనంతపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

అనంతపురం నగరాన్ని గ్రీన్ అనంతగా మారుద్దామని నగర మేయర్ మహ్మద్ వసీం పిలుపునిచ్చారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల బాలుర హాస్టల్ వద్ద డిసిబి బ్యాంక్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నగర మేయర్ మహ్మద్ వసీం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్యతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ.. నగరంలో పచ్చదనం పెంచేందుకు ప్రైవేట్ సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రభుత్వానికి తోడుగా స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ సంస్థలు, నగర ప్రజలు అండగా నిలిస్తే నగరంలో పచ్చదనం పెంపొందించే అవకాశం ఏర్పడుతుందన్నారు. చెట్లను నాటడమే కాకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యతను కూడా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్, కమల్ భూషణ్, బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ తిరుమలరెడ్డి, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబుకు తోడుగా నిలుద్దాం

- ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు

శింగనమల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

నారా చంద్రబాబునాయుడుకు తోడుగా నిలుద్దామని ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎంవైఆర్ కళ్యాణ మండపంలో జరిగిన ఉమ్మడి జిల్లాల విస్తృత స్థాయి సమావేశంలో ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడు విడుదల అయ్యేంత వరకు నియోజకవర్గం వ్యాప్తంగా పార్టీ ఏ పిలుపునిచ్చాని వెంటనే స్పందించి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆదేశించారు. నేటి నుంచి జరిగే రిలే నిరాహార దీక్షలు వజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ నేతలు పరిటాల సునీత, పార్థసారధి, పల్లె రఘునాథరెడ్డి, ముంటిమడుగు తిప్పేస్వామి, కందికుంట ప్రసాద్, తదితరులతోపాటు శింగనమల నుంచి బ్యాళ్ల నాగేంద్ర, నాగరాజు, పెద్ద నాగముని, నరేంద్రకుమార్ యాదవ్, చెంద్రాయుడు, కోయగూర పెద్దన్న, ఎం.ఎరిస్వామి, రాజు, నారాయణస్వామి, దాల్ వీరనారాయణ, చిరంజీవి, శివ, శ్రీనివాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి శిక్షణా సమ్మేళనాలను జయప్రదం చేయండి

- ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి

మాట్లాడుతున్న ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి

అనంతపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త బ్యూరో

ఉద్యోగ, కార్మిక సమస్యలు పరిష్కరించడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి వీడాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్ అధ్యఓతన నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ.. కార్మికులు తమ హక్కుల కోసం పోరాటం చేస్తుంటే పాలన ప్రభుత్వాలు వారి సంక్షేమం మరిచారని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ఉద్యోగులు, కార్మికులకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చిన పాపాన పోలేదని మండి పడ్డారు. అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయకపోగా కనీస వేతనాలు సైతం ఇవ్వడం లేదని ఏకరువు పెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, కార్యనిర్వహక అధ్యక్షుడు కృష్ణుడు, జిల్లా కార్యదర్శిలు శ్రీనివాసులు, రాజునాయకులు నాగవేణి, శ్రీనివాసులు, నారాయణ, అక్బర్, వేణు, శివకృష్ణ, బాషా, పుష్పరాజ్ పాల్గొన్నారు.

15న ఉచిత కంటి మెగా వైద్యశిబిరం

- డాక్టర్ నల్లపటి తిరుపతినాయుడు వెల్లడి

పామిడి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక షాధీఖానా నందు ఈనెల 15న శుక్రవారం ఉచిత కంటి మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి, లయన్స్‌క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు మంగళవారం 'ప్రభాతవార్త'కు తెలిపారు. కంటిచూపు మందగించిన వారికి బెంగుళూరు శంకరకంటి ఆసుపత్రి కంటి వైద్యనిపుణులు పరీక్షలు నిర్వహించి వైద్యసేవల అనంతరం మందులను ఉచితంగా పంపిణీ చేస్తారని అవసరమైన పక్షంలో ఆపరేషన్లకు రెఫర్ చేసి ఆసుపత్రి నిర్వాహకులే ప్రత్యేక బస్సుల్లో బెంగుళూరుకు తీసుకెళ్ళి ఆపరేషన్ల అనంతరం తిరిగి వారి గమ్య స్థానాలకు చేర్చటం జరుగుతుందన్నారు. వైద్యశిభిరానికి హాజరయ్యే వారంతా ఆధార్‌కార్డు ప్రతులు, రెండు పాస్‌పోర్టుసైజ్ ఫోటోలు తీసుకుని రావాలని తెలియజేస్తూ పామిడి పరిసర ప్రాంతాల ప్రజలంతా ఉచిత కంటి మెగా వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు కోరారు.

ఓటమి భయంతోనే చంద్రబాబుపై అక్రమ కేసులు

- మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్

శింగనమల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుపై ఓటమి భయంతోనే వైకాపా నేతలు అక్రమ కేసులు బనాయిస్తున్నారని మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్ పేర్కొన్నారు. మంగళశారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.

నెలాఖరులోపు ఈక్రాప్, ఈకెవైసి పూర్తి చేయండి

- వ్యవసాయశాఖ కమీషనర్ హరికిరణ్

అనంతపురం ఓల్డ్‌టౌన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ

ఈ నెలాఖరులోగా ఈ క్రాప్, ఈకెవైసి పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారులను రాష్ట్ర వ్యవసాయశాఖ కమీషనర్ హరికిరణ్ ఆదేశించారు. మంగళవారం జిల్లా వ్యవసాయశాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియోకాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 5 నుండి 10వతేదీ వరకు రైతు భరోసా కేంద్రాల్లో జాబితా ప్రదర్శించి గ్రామసభలు ఏర్పాటు చేయాలన్నారు. అక్టోబర్ 11 నుండి 14వతేదీ వరకు ఫిర్యాదులను పరిశీలించి సరిచేయాలని, మరియు 16వతేదీన ఫైనల్ జాబితా పెట్టాలన్నారు. అలాగే క్షే త్రస్థాయిలో సాగుచేసిన ప్రతి పంటను పక్కాగా నమోదు చేయాలని సూచించారు. అక్టోబర్‌లో కిసాన్ డ్రోన్ పంపిణీ చేయడం జరుగుతుందని, కావునా ఈ కిసాన్ డ్రోన్స్ వాటికి పైలెట్ ట్రైనింగ్ ఇచ్చేందుకు ప్రతి మండలం నుండి తప్పనిసరిగా ఒక డ్రోన్ సిహెచ్‌సి గ్రూపు ఏర్పాటు చేసి అందులో ఒక రైతుతో ట్రైనింగ్ పూర్తి చేయించాలన్నారు. ప్రతి ఆర్‌బికెలో ఎరువులు నిల్వ వుంచి రైతులకు సరఫరా చేయాలని ఆదేశించారు. అలాగే జిల్లాలో ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కావునా ప్రత్యామ్నాయ విత్తనాలను త్వరగా రైతులకు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ, సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే ప్రభుత్వ పథకాలు

- వైసీపీ నాయకులు మునగల రంగనాయకులు

పామిడి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

పెన్షన్ పంపిణీ చేస్తున్న వైసీపీ నాయకులు రంగనాయకులు

ప్రభుత్వం పథకాలన్నింటినీ ప్రజల వద్దకే అందజేస్తోందని వైసీపీ నాయకులు మునగల రంగనాయకులు పేర్కొన్నారు. గ్రామపంచాయతీ పరిదిలోని పి.కొండాపురం సచివాలయ పరిదిలో వైఎస్ఆర్ పెన్షన్ కానుక పథకం కింద నూతనంగా మంజూరైన పెన్షన్‌ను మంగళవారం సచివాలయ ఉద్యోగులతో కలిసి వైసీపీ నాయకులు మునగల రంగనాయకులు లబ్దిదారులకు అందజేశారు. ఈసంర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితోనే అన్నివర్గాల సంక్షేమం సాద్యం అవుతుందని తెలిపారు. నిరుపేదలకు వైఎస్ఆర్ పెన్షన్ కానుక పథకం ఓ వరం అన్నారు. నిరుపేదలను ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో అనేక పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వయసు మీదపడి ఏలాంటి పని చేయలేని వారికి ఆసరగా నిలువాలన్న నిలువటానికి వైఎస్ఆర్ పెన్షన్ కానుక పథకాన్ని ప్రవేశపెట్టడటం జరిగిందన్నారు. గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ నేత సునీల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతన పెన్షన్‌ను లబ్దిదారులకు పంపిణీ చేయటం జరిగిందని తెలియజేస్తూ రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా అన్నివర్గాల ప్రజలు ఆర్థికాభివృద్ధి సాదించేందుకు చేయూతను అందిస్తున్న జగన్మోహన్‌రెడ్డి మరో 30 ఏళ్ళు ముఖ్యమంత్రిగా కొనసాగాలని మునగల రంగనాయకులు ఆకాక్షించారు. ఈకార్యక్రమంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ మమత, వైసీపీ నాయకులు సత్య, మురళీమోహన్, మల్లేష్, వాలంటరీలు నల్లప్ప, కోటేశ్వరయ్య, గృహసారథులు, పెన్షన్ లబ్దిదారులు పాల్గొన్నారు.

వాటర్‌షెడ్ రైతులకు శిక్షణా కార్యక్రమం

ఫోటో రైటప్: శిక్షణా కార్యక్రమానికి హాజరైన వాటర్‌షెడ్ రైతులు సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ శశికళ

నంబులపూలకుంట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:

మండల పరిధిలోని దనియానిచెరువు, మర్రికొమ్మదిన్నె గ్రామాలలో రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ వాటర్‌షెడ్ పియంకెఎస్‌వై) ఆధ్వర్యంలో గ్రామంలోని వాటర్‌షెడ్ రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ జి.శశికల కెవికే సస్య ఉత్పత్తి శాస్త్రవేత్త భూసార పరీక్ష ప్రాముఖ్యత మరియు నీటి మరియు తేమ సంరక్షణ పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం, జీవన ఎరువుల ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలనాయక్, వెటనర్నరీ అసిస్టెంట్ సర్జన్ ఎన్‌పికుంట వారు గొర్రెపిల్లలు మరియు ఆవుల యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కెవికె వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త కెవికేలో జరుగు కార్యక్రమాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, శాస్త్రవేత్తలు, నవీన్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ నుండి కృష్ణారెడ్డి, ఓబుల్‌రెడ్డి, భాస్కర్, వాటర్‌షెడ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రెండు రోజులు పాటు క్రీడా పోటీలు మరియు ఎంపికలు

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు, రేపు అండర్-14, అండర్-17 విద్యార్థిని, విద్యార్థుల అర్హత క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓలు సుర్‌ష్‌బాబు, రమణ, ప్రధానోపాధ్యాయురాలు శోభారాణిలు మంగళవారం సంయుక్త ప్రకటనలో తెలియచేశారు. కబడ్డీ, ఖోఖో, త్రో బాల్, బాల్ బ్యాట్మెంటన్, వాలీబాల్, షటిల్ బ్యాట్మెంటన్, టెన్నికాయట్, యోగా మరియు అథ్లెటిక్స్‌కు ఎంపిక పోటీలు నిర్వహిస్తారని, ఈ పోటీలలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు పాల్గొంటారని, మండల ఎస్‌జిఎఫ్ సమన్వయకర్తలు, పీడీలు, మండల ఎస్‌జిఎఫ్ ఇన్‌చార్జ్ గోపినాథ్ ఆధ్వర్యంలో ఎంపిక పోటీలు జరుగుతాయని ఈ సందర్భంగా వారు తెలియచేశారు. ఈ పోటీల్లో మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనాలని వారు కోరారు.

CHANGE OF NAME

I, MUBASHARA (OLD NAME) W/O PAMIDI DANDIA TANVEER AHMED, #26-4-1823, RTC COLONY, HINDUPUR-515201, SRI SATHYA SAI DIST, ANDHRA PRADESH CHANGING MY NAME FROM MUBASHARA (OLD NAME) TO **PAMIDI DANDIA MUBASHARA** (NEW NAME). HENCEFORTH, I AM BEING CALLED AS **PAMIDI DANDIA MUBASHARA** FOR ALL PURPOSES.

వార్త YAARTHA CLASSIFIEDS వార్త YAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, S. KAREGOWD S/O D. K **SIDDAPPA** born on 12-04-1984 residing at CCGiri (Po & Vi), Gudibanda(M), Satya Sai(D), have changed my name to D.S. Karegowda vide affidavit dated 09-09-2023 at Madhugiri.

(Ro.No.26195)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

- వైసిపి యువ నాయకులు కొత్తకోట చక్రధర్‌రెడ్డి

చక్రధర్‌రెడ్డిని సన్మానిస్తున్న టోర్నీ నిర్వాహకులు

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

క్రీడలు మానసిన ఉల్లాసాన్ని పెంపొందించడమే కాక మనిషికి, మనిషికి మధ్య ప్రేమానురాగాలు పెంచుతాయని వైఎస్సార్‌సిపి యువ నాయకుడు కొత్తకోట చక్రధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కొండకమర్లక్రాస్ సమీపంలోని మైదానంలో సిఈసి సభ్యులు డాక్టర్ కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైఎస్సార్ మెమోరియల్ క్రికెట్ టోర్నీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా యువ నాయకుడు చక్రధర్‌రెడ్డి పాల్గొని కేక్ కోసి పంచిపెట్టారు. అనంతరం మామిళ్లకుంట్లపల్లి వరెస్స్ ఎస్ కొత్తపల్లి జట్లకు టాస్ వేసి ఆటను ప్రారంభించారు. ఈ సందర్భంగా చక్రధర్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడల ద్వారా మంచి స్నేహబంధం కొనసాగడమే కాక ప్రేమానుగరాలు పెంపొందుతాయన్నారు. విద్యార్థులు, యువత చదువుతో పాటు క్రీడల్లో నైపుణ్యత సాధించాలన్నారు. క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి తమ ప్రతిభను వెలికితీయాలన్నారు. అంతే కాకుండా క్రీడల వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారన్నారు. క్రీడా కారులను ప్రోత్సహించేందుకు తాను తన తండ్రి సిఈసి సభ్యులు సోమశేఖర్‌రెడ్డిల సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించే ఈ పోటీల్లో విజేతగా నిలిచిన జట్టుకు రూ 75వేలు, రన్నర్‌గా నిలిచిన జట్టుకు 40 వేలు ప్రోత్సాహక నగదు బహుమతులు అందచేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులు సామల మోహన్‌రెడ్డి, లడ్డూ బాబ్‌జాన్, వైసిపి నాయకుడు మిట్టపల్లి నరసింహారెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా టిఎన్ఎస్ఎఫ్ నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి నాయకులు

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు సేవ్ ఆంధ్రప్రదేశ్, సేవ్ డెమోక్రసీ అంటూ నల్ల రిబ్బన్‌తో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన చేపట్టారు. టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామాంజులునాయుడు, మండల కన్వీనర్ జయచంద్ర, ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్, టియన్‌టియూసి నాయకులు నిజాం, సర్పంచ్ శంకర్‌రెడ్డి, ఎంపిటిసి శ్రీనివాసులు, మైనార్టీ సెల్ నాయకులు ఆరిఫ్, షానులు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్క అవకాశం పేరుతో అధికారంలోకి వచ్చి వ్యవస్థలను మ్యానేజ్ చేస్తూ ప్రజాస్వామ్యాన్ని మంట గలుపుతున్నాడన్నారు. మాజీ సిఎం చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణ చూసి ఒర్వలేక కుట్రపన్ని స్కిల్ డెవలప్మెంట్ కేసులో అక్రమంగా ఇరికించారన్నారు. గత రెండు సంవత్సరాల క్రితమే స్కిల్ డెవలప్మెంట్ కేసుకు సంబంధించి హైకోర్టులో వాదోపవాదాలు ముగిశాయని అప్పుడు లేని చంద్రబాబు నాయుడు పేరు ఇప్పుడు ఎలా వచ్చిందని అగ్రహం వ్యక్తం చేశారు. మీ అరాచక పాలనకు అంతిమ ఘడియలు దగ్గర పడ్డాయని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపిని బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు శభరీష్, బాలక్రిష్ణ, మారుతి, నాయకులు ఐటిడిపి ఆంజనేయులు, నాగరాజు, షబ్బీర్, మనోహర్, షాను, దారా నాగేంద్ర, చాకివేలు శ్రీనివాసులు, అంజినప్ప, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును విడుదలకై ప్రత్యేక పూజలు

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

పూజల్లో పాల్గొన్న టిడిపి నాయకులు

స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్ట్ చేసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును విడుదల చేయాలని కోరుతూ టిడిపి మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి మండోజి ఆరిఫ్‌ఖాన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఆభయాంజ నేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరి

రాష్ట్రాభివృద్ధి సిఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యం

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిఅర్బన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 26వవార్డు బుక్కపట్నం వీధిలో మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వార్డులో ప్రతి ఇంటికి వెళుతూ ప్రజలకు ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో అన్ని వర్గాల ప్రజలకు నవరత్న సంక్షేమ పథకాలను అందచేస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని రకాల తోడ్పాటునందిస్తున్నారన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

భూ సేకరణ నష్టపరిహారం చెల్లింపులు సత్వరం పూర్తి చేయండి

- జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయి జిల్లా, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన భూసేకరణ పనులతో పాటు నష్టపరిహారం చెల్లింపులు సత్వరమే పూర్తి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని జాతీయరహదారులు, రైల్వేకు సంబంధించి పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన తన ఛాంబర్ నందు సమీక్షించారు. ఇప్పటి వరకు ఆయా మండలాల్లో జరిగిన పురోగతి, నిలిచిన పనులపై ఆరా తీశారు. జిల్లాలోని ఎన్‌హెచ్ 342 (పుట్టపర్తి-కోడూరు/గోరంట్ల/హిందూపురం), 716జి బెంగుళూరు,కడప, విజయవాడ, 544-ఇ, 544 జిలకు సంబంధించి అవార్డు పాస్ చేసిన భూములకు ఎన్‌హెఛ్ యాక్ట్ ప్రకారం భూసేకరణ జరిగినందు త్వరితగతిన సంధిత రైతులుచ లబ్దిదారులకు చెల్లింపు ప్రక్రియ పూర్తి చేయాలని సంయుక్త కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, కదిరి ఆర్‌డిఓ రాఘవేంద్ర, మురళీమోహన్, ఎన్‌హెచ్‌డిఇ జగదీష్ గుప్తా, సంబంధిత మండల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతిఒక్కరు పాటుపడాలి

- మహిళా మరియు శిశుసంక్షేమశాఖ పిడి డాక్టర్ బిఎన్ శ్రీదేవి

సమావేశంలో మాట్లాడుతున్న శిశుసంక్షేమశాఖ పిడి డాక్టర్ బిఎన్ శ్రీదేవి

పుట్లూరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని మహిళా మరియు శిశుసంక్షేమశాఖ పిడి డాక్టర్ బిఎన్ శ్రీదేవి పేర్కొన్నారు. జిల్లా బాలల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మంగళ వారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బాల్య వివాహాలను ఆపుదాం - బాల్యాన్ని రక్షిద్దాం అని బాల్య వివాహాలను అరికట్టే అంశంపై జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశాల మేరకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా విడుదల చేసిన జిఒ ఎంఎస్ నెంబర్ 31 గురించి, బాల్య వివాహ నిరోధక అధికారుల అధికారాలు, విధులు, బాధ్యతల గురించి శిక్షణ ఇచ్చారు. గ్రామస్థాయిలో విఆర్‌ఒ పంచాయతీ సెక్రటరీ మహిళా పోలీసులు బాధ్యతాయుతంగా వుంటూ బాల్య వివాహం గురించి విషయం తెలియగానే పెళ్లి కుమార్తె, పెళ్లికొడుకుకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను తెలియచేస్తూ, ఎవరైనా బాల్య వివాహాన్ని జరిపించినట్లు అయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా పిపిటిల ద్వారా బాల్య వివాహాల చట్టం, పిల్లల పట్ల లైంగిక నేరాల నిరోధక చట్టం-2012, ఆన్‌లైన్ భద్రత, మత్తు పదార్థ వినియోగం, నిరోధక చట్టం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఒలు భారతి, షాజిదాబేగం, సూపర్‌వైజర్లు, పుట్లూరు, యల్లనూరు, తాడిపత్రి, పెద్దపప్పూరు మండలాల ఎంపిడిఒలు యోగానందరెడ్డి, వీరరాజ్, రంగారావు, రామకృష్ణ, మెడికల్ ఆఫీసర్లు, తహశీల్దార్లు మోహన్‌కుమార్, సుమతి, మునివేలు, లక్ష్మీనాయక్, ఎంఇఒలు శ్రీదేవి, చంద్రశేఖర్, నాగరాజు, ఓబులపతి, ప్రేమకుమార్, రామగోవిందరెడ్డి, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, మహిళా పోలీసులు విఆర్‌ఒలు, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ కృష్ణమాచారి, డిసిపియు సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన అధికారులు

జగన్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు నిరుపేదల చెంతకు

- వైకాపా ప్రజాప్రతినిదులు

విలేకరులతో మాట్లాడుతున్న ఎంపీపీ,ప్రజాప్రతినిదుల దృశ్యం

అమరాపురం,సెప్టెంబర్ 12,ప్రభాతవార్త:

రాష్ట్రం జగన్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ప్రతి సంక్షేమ ప్రతి సంక్షేమ పథకాలు నిరుపేదల చెంతకు నేరుగా చేరుతున్నట్లు ఎంపీపీ ఈరన్న,జప్పిటిసి స్వారక్క నరసింహమూర్తి,వైస్ ఎంపీపీ కృష్ణమూర్తిలు తెలిపారు.మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయం నందు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో ఎలాంటి దలారీ వ్యస్థ లేకుండా వాలంటీర్ల సమక్షంలో అందించడం ద్వారా ప్రజలకు ఎంతో లబ్ధిచేకురిందన్నారు.ప్రస్తుతం ప్రజలు జగన్ వైపు ఉన్నారని ప్రజలకు రైతులకు అన్ని వర్గాల వారికి ప్రభుత్వం ద్వారా లబ్ధి చేకురుస్తున్నట్లు వారు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు చేసిన అవినీతీ ఆక్రమాలకు అయన జైలుకు వెళ్ళడన్నారు.తప్పు చేస్తే ఎంతటి వారైనా చట్టం ముందు సమానులేనని ఇందుకు నిదర్శనం,టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుపై తీసేకున్న చర్యలేనన్నారు.రాష్ట్రంలో అవినీతి లేని పాలనను అందించడానికి జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నట్లు దీనికి ప్రజలు కూడా సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జయరామ్,సర్పంచ్‌లు ఈరన్న,నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నగరాన్ని గ్రీన్ అనంతగా మారుద్దాం

- నగర మేయర్ మహ్మద్ వసీం

మొక్కలు నాటుతున్న మేయర్ వసీం

అనంతపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

అనంతపురం నగరాన్ని గ్రీన్ అనంతగా మారుద్దామని నగర మేయర్ మహ్మద్ వసీం పిలుపునిచ్చారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల బాలుర హాస్టర్ వద్ద డిసిబి బ్యాంక్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నగర మేయర్ మహ్మద్ వసీం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్యతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ.. నగరంలో పచ్చదనం పెంచేందుకు ప్రైవేట్ సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రభుత్వానికి తోడుగా స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ సంస్థలు, నగర ప్రజలు అండగా నిలిస్తే నగరంలో పచ్చదనం పెంపొందించే అవకాశం ఏర్పడుతుందన్నారు. చెట్లను నాటడమే కాకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యతను కూడా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్, కమల్ భూషణ్, బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ తిరుమలరెడ్డి, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

బళ్లారిలో మాజీ సీఎం బొమ్మైకి జిల్లా బీజేపీ నాయకులచే గౌరవ సన్మానం

బళ్లారి బీజేపీ కార్యాలయంలో మాజీ సీఎం బసవరాజబొమ్మైని సత్కరిస్తున్న మాజీ మంత్రి బి.శ్రీరాములు, జిల్లా బీజేపీ నాయకులు

బళ్లారి, సెప్టెంబర్12, ప్రభాతవార్త ;

నగరంలోని జిల్లా బీజేపీ కార్యాలయానికి మాజీ ముఖ్యమంత్రి బసవరాజబొమ్మై రాగా, జిల్లా బీజేపీ నాయకులు సాదరంగా ఆహ్వానం పలికారు. రైతులపరంగా అనేక యోజనలు జారీలోకి తీసుకొచ్చిన ముఖ్యమంత్రిగా బసవరాజబొమ్మై విశిష్ట సేవలు అందజేశారని, ముఖ్యమంత్రి అయిన తర్వాత మొదటి బడ్జెట్‌లోనే రైతుల పిల్లలకు విద్యానిధి యోజనను జారీలోకి తీసుకొచ్చారని, ఈ సందర్భంలో హాజరైన మాజీ మంత్రి బి.శ్రీరాములు తెలిపారు. బళ్లారి తాలూకా హగరి కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ డిగ్రీ కళాశాలను ప్రారంభించాలన్న ఎన్నో సంవత్సరాల డిమాండ్‌ను పరిష్కరించిన ఘనత బొమ్మైకు దక్కుతుందన్నారు. వ్యవసాయ కళాశాల స్థాపనకై బళ్లారికి చెందిన ప్రజా సంఘాలు, సంఘ సంస్థలకు చెందిన ఎంతోమంది కార్యకర్తలు పాదయాత్ర, బెంగళూరులో సత్యాగ్రహం, ప్రతిఘటనలాంటి పోరాటాలు జరిపారు. తమ డిమాండ్‌ను ఆలకించి హగరిలో వ్యవసాయ కళాశాల స్థాపనకు బొమ్మైగారు అనుమతి మంజూరు చేశారని చెప్పారు. సీఎంగా బొమ్మైగా అందించిన సేవలు మరే ఇతర ముఖ్యమంత్రులు చేయలేదని, అనతికాలంలో అనేక విప్లవాత్మకమైన చర్యలు ఆచరణలోకి తీసుకొచ్చి ప్రజా సంక్షేమపాలన అందించారని చెప్పారు. ఈ సందర్భంలో పార్టీ రైతుమోర్చా జిల్లా మాజీ అధ్యక్షుడు గణపాల్ ఐనాథ్‌రెడ్డి, నాయకులు జి.విరుపాక్షగౌడ, గోనాళ్ మురహరగౌడ, రామచంద్రయ్య, హనుమంతప్ప తదితరులు శాలువా కప్పి గౌరవ సన్మానం చేశారు. ఈ సందర్భంలో మాట్లాడిన బొమ్మై తుంగభద్ర జలాశయంలో పేరుకుపోయిన పూడిక సమస్య నివారణకై కొప్పళ జిల్లా నవళి వద్ద సమాంతర జలాశయం నిర్మించేందుకు రూ.వంద కోట్లు బడ్జెట్‌లో డీపీఆర్ సిద్ధం చేసేందుకు కేటాయించినట్లు వివరించారు.

17న కళ్యాణ కర్ణాటక ఉత్సవం ఆచరణ

కళ్యాణ కర్ణాటకం ఉత్సవం ఏర్పాట్ల సభలో ప్రసంగిస్తున్న ఏడీసీ మహ్మద్‌జుబేర్

బళ్లారి, సెప్టెంబర్12, ప్రభాతవార్త ;

కళ్యాణ కర్ణాటక (హైదరాబాద్- కర్ణాటక) ఉత్సవం దినాచరణ కార్యక్రమాన్ని ఈనెల 17వ తేదీన స్థానిక మున్సిపల్ పీయూ కాలేజీ మైదానం ఆవరణలో ఘనంగా ఆచరించడం జరుగుతుందని, ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేయాలని అదనపు జిల్లాధికారి మహ్మద్‌జుబేర్ తెలిపారు. జిల్లాధికారి కార్యాలయం సభా భవనంలో కళ్యాణ కర్ణాటక ఉత్సవం ఆచరణకు సంబంధించి ఏర్పాటు చేసిన ముందస్తు సభకు అధ్యక్షత వహించి మాట్లాడారు. కళ్యాణ కర్ణాటక ఉత్సవం ఆచరణ అర్థవంతంగా, సంప్రదాయబద్ధంగా ఆచరించే నేపథ్యంలో ప్రభుత్వం వివిధశాఖలకు అప్పగించిన బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఉత్సవం దినాచరణ సందర్భంలో అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన ప్రగతి, అభివృద్ధి యోజనలకు సంబంధించి ప్రజలకు జాగృతి కల్పించేవిధంగా శఖటాలు రూపొందించాలని పేర్కొన్నారు. మైదానంలో ఉత్సవంలో పాల్గొనే అధికారులు, సిబ్బంది, వివిధ కళా ప్రదర్శనలు చేసే కళాకారులకు హాజరయ్యే ప్రజలకు శుద్ధ తాగునీటి వ్యవస్థ కల్పించాలని, మైదానంలో స్వచ్ఛతా కార్యాన్ని మహానగర పాలికె అధికారులు చేపట్టాలని సూచించారు. జిల్లా యంత్రాంగంచే కళ్యాణ కర్ణాటక ఉత్సవాన్ని ఆచరిస్తున్నట్లు తెలిపిన ఆయన ఈ నేపథ్యంలో స్వాగతసమితి, వేదికసమితి, సన్మాన సమితి, స్వచ్ఛత-తాగునీటి పర్యవేక్షణ సమితి, విద్యుత్‌సమితి, దీపాలంకరణసమితి తదితర ఉప సమితులను ఏర్పాటు చేసి వారికి ఆయా పనులను అప్పగించాలని తెలిపారు. ఉత్సవం ఆచరణ సందర్భంలో అన్ని పాఠశాలలు, కాలేజీలకు చెందిన విద్యార్థులు హాజరయ్యేలా చూడాలని, వారందరికీ అల్పాహారం వ్యవస్థ, తాగునీరు సౌకర్యం కల్పించాలని సూచించారు. జిల్లాలోని అన్ని తాలూకా కేంద్రాల్లో కళ్యాణ కర్ణాటక ఉత్సవం ఆయా తాలూకాల తహసీల్దార్‌లు, ప్రభుత్వశాఖల అధికారులు ఆచరించేలా చూడాలన్నారు. జిల్లాస్థాయిలో జరిగే కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని చెప్పారు. ఈ సందర్భంలో కన్నడ-సంస్కృతిశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ టి.హొన్నూరప్ప, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పింఛన్లు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌దే..

- డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

అర్హతప్రామాణికంగా అర్హులందరికీ పింఛన్లు అందించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్ష అని డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య పేర్కొన్నారు. నూతనంగా మంజూరైన పింఛన్లను డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య తన వ్యక్తిగత కార్యాలయంలో మంగళవారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదరికమే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్ష అన్నారు. అదే విధంగా అర్బన్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నిరంతరం ప్రజలతో మమేకమవుతూ ఏ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అర్హత ఉండి అందకుండా పోకూడదన్న తపనతో పని చేస్తున్నారన్నారు. ఇందులోభాగంగానే గడపగడపకు మన ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమంలో సాంకేతిక కారణాల వల్ల తమకు పింఛన్లు అందలేదని లబ్దిదారులు తీసుకొచ్చిన సమస్యలపై ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని ఆయా లబ్దిదారులందరికీ నూతన పెన్షన్లు మంజూరు చేయించారని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గతానికి, ప్రస్తుతానికి తేడా ఉందని ఆమె ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పింఛన్లను అందిస్తున్న డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య

ప్రజల్లో మంచి నమ్మకం కలిగేలా వ్యవహరించాలి

- ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

ఎస్‌పికి పుష్పగుచ్చం అందిస్తున్న కదిరి రూరల్ సిఐ వెంకటేశ్వర్లు

పుట్టపర్తి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

నిబద్ధతతో పని చేసి ప్రజల్లో మంచి నమ్మకం కలిగేలా వ్యవహరిస్తూ విధులు నిర్వహించాలని ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి సూచించారు. మంగళవారం జిల్లాలో బదిలీపై వచ్చిన కదిరి రూరల్ సిఐ వెంకటేశ్వర్లు, హిందూపురం, రొద్దం సిఐ, ఎస్‌ఐలు ఎస్‌పిని ఆయన ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ, ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపే దిశగా పోలీసులు అడుగులు వేయాలన్నారు. ప్రతి పోలీస్ అధికారి ఫ్రెండ్లీ పోలీస్‌గా వ్యవహరించి మంచిపేరు తెచ్చుకోవాలని, ప్రజల్లో పోలీస్ వ్యవస్థపై నమ్మకంతో కూడిన స్నేహపూర్వక వతావారణం కల్పించాలన్నారు.

సెప్టెంబర్ 30 నుండి జగనన్న ఆరోగ్యసురక్ష క్యాంపులు

శ్రీసత్యసాయి జిల్లా (వైద్యం), సెప్టెంబర్ 12,ప్రభాతవార్త

ఈ నెల 30వ తేది నుండి చేపట్టవలసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహిస్తున్న రాష్ట్ర నోడల్ ఆఫీర్, డిప్యూటీ డైరెక్టర్ శిశంకర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంనందు జిల్లా వైద్యాధికారి డా.ఎస్.వి.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన స్టేట్ నోడల్ ఆఫీసర్, డిప్యూటీ డైరెక్టర్ శివశంకర్ బాబు, డిసిహెచ్‌ఎస్ తిప్పేంద్ర నాయక్, డిఎంఓ డా.బాబా ఫక్రొద్దీన్, డిఎంఓ డా.కెసినాయక్, టిబి ఆఫీసర్ డా.డి.తిప్పయ్య, డిఐఓ డా.కృష్ణయ్య, డిప్యూటీ డిఎంహెఛ్‌ఓ డా.సెల్వియా షలోమన్, డా.మంజువాణిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ మాట్లాడుతూ, సెప్టెంబర్1 వ తేది నుండి 15వ తేది వరకు గ్రామాల్లో ఎఎన్‌ఎంలు రోగుల జాబితాను తయారు చేయాలని, సెప్టెంబర్ 16 నుండి 30వ తేది వరకు సచివాలయ వాలంటీర్లు, ఇంటింటి సర్వే చేసి ఎఎన్‌ఎంలు గుర్తించిన పేషెంట్ల వద్దకు వెళ్ళి క్యాంపు వివరాలను తెలియజేయాలన్నారు. సెప్టెంబర్ 30వ తేది నుండి సచివాలయాల వారీగా హెల్త్ క్యాంపులు ప్రారంభించనున్నామని, వాటిలో స్థానిక వైద్యసిబ్బందితో పాటు, ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు, ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రుల ఐఎంఎ వంటి సంస్థల ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్యనిపుణులు అందుబాటులో ఉంటారన్నారు. ఈ మెడికల్ క్యాంప్‌లో ఓపి సేవలు అన్ని రకాలైన టెస్ట్‌లు ఖరీదైన మందులు అందజేస్తామన్నారు. అవసరమైన వారికి జిల్లా ఆసుపత్రులలో ఆపరేషన్లు, చికిత్సలు అందించేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైద్యసిబ్బందికి సూచనలు ఇస్తున్న దృశ్యం

అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావంను జయప్రదం చేయండి

అగ్రిగోల్డ్ బాధితుల శంఖారం కరపత్రాలను ప్రదర్శిస్తున్న దృశ్యం

శ్రీసత్యసాయి జిల్లా(వైద్యం), సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

కొన్ని వేల మందికి జీవనోపాధికల్పిస్తున్నామంటూ ఆశచూపి, కోట్లాది రూపాయలు డిపాజిట్ల రూపంలో సేకరించి ఖాతాదారులకు చెల్లించకుండా బోర్డు తిప్పేసిన అగ్రిగోల్డ్ సంస్థ బాధితులందరూ ఈ నెల 15న విజయవాడలో జరిగే అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావంను జయప్రదం చేయాలని ఆ సంస్థ బాధితుల సంఘం కదిరి నియోజకవర్గ అధ్యక్షులు హాజీ అత్తార్ మహబూబ్ బాషా, జిల్లా అధ్యక్షులు ఎం.షబ్బీర్‌ఖాన్‌లు పిలుపునిచ్చారు. అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగనో మ్రహన్‌రెడ్డి నేను ఉన్నాను...నేను విన్నాను... అంటూ అగ్రి గోల్డ్ బాధితులకు ఆదుకుంటామని, అధికారం చేపట్టిన నెలలోపు బాధితుల మొత్తాలనుచెల్లిస్తామి హామీ ఇచ్చారే కానీ, 4 యేళ్ళు గడుస్తున్నా ఇప్పటి వరకు పూర్తిగా డబ్బు రాలేదన్నారు. రాష్ట్ర కమిటీ ద్వారా అందించిన కరపత్రాలను అత్తార్ వమబూబ్‌బాషా, ఎం.షబీర్బర్‌ఖాన్, జిల్లాకార్యదర్శి ఎస్.నాగేంద్ర, పి.వి.రమణ, వి.ప్రసాద్, ఆర్.శ్రీనివాసులు, జి.ఆంజనేయులు, కొత్తచెరువు టిటిడి కల్యాణ మండపం నందు ఆవిష్కరించి, ఏజెంట్లు, కష్టమర్లకు పంపిణీ చేశారు. ప్రతి ఒక్క బాధితుడు తప్పక హాజరై ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు కోరారు.

జగనన్న ఆరోగ్య సురక్ష క్రింద కంటిపరీక్షలు

బుక్కపట్నం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

మండల కేంద్రమైన బుక్కపట్నంలోని బాలుర ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా కంటి పరీక్షలను నిర్వహించారు. డిఎంఅండ్‌హెచ్‌ఓ డా.ఎస్.వి.కృష్ణారెడ్డి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ మేనేజర్ డా.అనూరాధాల ఆదేశాల మేరకు కంటివైద్య నిపుణులు బషీర్ అహ్మద్, అనిల్‌కుమార్‌లు ఈ కంటి పరీక్షలను నిర్వహించారు. పాఠశాలలో 280 మంది విద్యార్థులకు వైద్యరీక్షలు చేసి 18 మందికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వీరికి త్వరలో నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష సభలలో ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ లింగారామ్మోహన్, హెల్త్ అసిస్టెంట్ మురళీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థికి కంటి పరీక్షలు నిర్వహిస్తున్న అప్తాలమిక్ అధికారి బషీర్ అహ్మద్